**అడల్ట్స్ ఓన్లీ కథ**

# వాగు పొంగింది

నేను అందగత్తెనేం కాదు- అత్తెసరి అందచందాలున్న ఇరయ్యేళ్ళ చిన్నదాన్ని.

గొప్ప పనులేం చేయలేను. గొప్ప ఆలోచనలు నాకేం రావు.

సీదా సాదాగా జీవితం గడిచిపోతే చాలు- నాకున్న పరిమితులేమిటో నాకు తెలుసు. ఎన్నో అవస్థలు పడుతూ ఉద్యోగం చేసేది చిన్నప్పుడే ఎడ్లబండి చక్రాల కింద పడి రెండు కాళ్లు పోగొట్టుకున్న తమ్ముడిని, చెల్లెలు, అమ్మని పోషించడానికి.

జీతం పెంచమని అడగలేక 'మరో ఉద్యోగం దొరికింది.. పదిరోజుల్లో ఉద్యోగం మానేసి మరో కంపెనీలో జాయిన్ అవ్వబోతున్నానని' చెప్పడమే నేను చేసిన పెద్ద తప్పు.



''అమ్మా... సార్ పిలుస్తున్నారమ్మా'' అన్నాడు అటెండర్.

''డిక్టేషన్ ఇచ్చినవి కంప్యూటర్‌లో టైప్ చేసి ప్రింట్ అవుట్ తీసి యిచ్చావా? ఇమెయిల్స్ చూశావా? తను చెప్పిన వాళ్ళకి ఫోన్ కనెక్షన్ యివ్వలేదే! టపాల్స్ స్పార్ట్ అవుట్ చేసి బ్రీఫ్ నోట్ పెట్టలేదే?...'' లక్ష పనులు చెబుతాడు. అవన్నీ చెయ్యలేదేమిటని నవ్వుతూనే అడుగుతాడు. ఇబ్బందిపడుతూ తలొంచుకోవాల్సివొస్తుంది.

ఎం.డి. దగ్గర స్టెనో ఉద్యోగం. ఎం.డి.కి పాతికేళ్ళుంటాయి. ఎంతో అందంగా వుంటాడు. అదే ఇబ్బంది తనకు. అతనివైపు తెరిపార చూడాలంటే తొట్రుపాటు పడిపోతుంది. అతన్ని కన్నార్పకుండా చూడాలనిపిస్తుంది. అదేం మాయో గాని అతన్ని చూడగానే చూపులు వాలిపోతాయి. గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఏ యాభైయ్యేళ్ళ వాడైతే మొహమాటం లేకుండా జీతం పెంచమని అడిగేసి వుండేది. అనురాగ్ దగ్గర స్టెనోగా పనిచెయ్యడం అందమైన అనుభవమే!

అద్దె గదిలో వంట చేసుకోవడం, రద్దీగావుండే సిటీ బస్సులో ఆఫీసుకు అవస్థపడుతూ వెళ్లడం, సాయంత్రం వరకూ ఆఫీసులో చాకిరి- ఊపిరి సలపని పని- ఇన్ని ఇబ్బందులు వున్నా అనురాగ్‌ని తల్చుకోగానే అన్నీ మర్చిపోతుంది.

అప్పుడప్పుడు ప్రేమలో పడుతున్నట్లు అనిపిస్తుంది. అతన్ని ఆరాధనగా చూడటం తప్పితే ఎప్పుడూ శృతి మించలేదు. శృతి తప్పలేదు. మొదట్లో అతని వర్క్ కల్చర్ నచ్చేదికాదు. పని విషయంలో డెవిల్‌లా వుండటంతో అతనంటే అయిష్ట వుండేది. ఆ అయిష్టత నుంచి యిష్టం పుట్టుకొచ్చింది. ప్రేమలో పడ్డాక ప్రతిక్షణం అపూర్వంగా ఆహ్లాదంగా వుంటుంది. అతని జ్ఞాపకాలన్నీ మధురంగా వుంటాయి. అయితే అంతా వన్‌వే ట్రాఫిక్.

మనస్సులోనే మధుర భావనలు. ఎంత ప్రయత్నించినా ఆ ప్రేమ భావనల నుంచి బయ

**అలపర్తి రామకృష్ణ**

టపడలేకపోతూ వుంది.

ఇప్పుడో పెద్ద ఇబ్బంది వచ్చిపడింది.

రిజిగ్నేషన్ లెటర్ యిచ్చేసింది పెద్ద పోజుపెట్టి బాస్ రిజైన్ చెయ్యొద్దని అంటాడేమోననుకుని. ''జీతం పెంచుతా. ఈ కంపెనీలోనే వుండి పోండి'' అంటాడేమో.

మరో రెండు రోజులే ఈ కంపెనీలో పనిచేసేది. గట్టిగా ప్రయత్నిస్తే మరో ఉద్యోగం దొరక్క పోదు. మరో ఉద్యోగం దొరకడానికి ఐదారు నెలలు పడుతుంది.. జీతం రాదు. ఇంటికి డబ్బెలా పంపాలి?

అనురాగ్‌కు దూరమవ్వాలి! మరో పెద్ద ఇబ్బంది. 'పర్చేజ్‌డ్ ట్రబుల్' అంటే ఇదే మరి! కొని తెచ్చుకున్న సంకటం.

ఎం.డి. రూమ్‌లోకి వెళ్లింది.

కంప్యూటర్ స్క్రీన్ మీద ఏదో స్టేట్‌మెంట్ దీక్షగా చూస్తున్నాడు అనురాగ్.

'నీలం రంగు షర్ట్, ముదురు గోధుమ రంగు కోటు, నెక్‌టైలో అందంగా వున్నాడు' మరోసారి అనుకుంది. మనస్సుకు నచ్చిన వ్యక్తి మనోహరంగానే కన్పిస్తాడు.

నవ్వుకుంది.

''ఏం శృతీ? ఎటూ ఉద్యోగం మానేస్తున్నానని ఈ రెండు రోజులు ఆఫీసుకు రాకుండా ఇంట్లో కూర్చోకు. ఐహేవ్ గాట్ లాట్ ఆఫ్ వర్క్ విత్ యూ'' నుదుటిమీద పడిన జుట్టును ఎడం చేత్తో సర్దుకుంటూ అన్నాడతను.

'కూర్చోమని చెప్పడే. వో ఐదు నిముషాలు ఎదురుగా కూర్చోబెట్టుకుని ఆఫీసు విషయాలు కాకుండా ఏ సినిమాల సంగతో, హైద్రాబాద్ సంగతులో మాట్లాడొచ్చుగా...'

''కూర్చో! ప్లీజ్ బి సీటెడ్ కంఫర్టబ్లీ''

కాఫీ తెప్పించాడు.

అతని ఎదురుగా కూర్చుని కాఫీ చప్పరించడం- తన గదిలో పడుకుని తను కనే కలల్లో అదొకటి...

''సరిగ్గా కూర్చో.. ముళ్ళ మీద కూర్చున్నట్లు కూర్చుంటావే! నిన్నేం తినేసేయనులే'' అన్నాడతను.

బిత్తరచూపులు చూసింది. అతన్ని తినేసేటట్లు చూసింది తను, అతను గమనించాడో లేదోగాని...

''యువర్ రిజిగ్నేషన్ లెటర్ యాక్సెప్టెడ్'' అన్నాడతను.

గుండెల్లో రాయి పడింది.

తల వాల్చేసింది. గుండెల్లో దిగులు గూడు కట్టుకుంది.

''ఆర్ యూ ఓకే!'' అన్నాడతను తన చేతిని తాకుతూ.

ఈ పరిస్థితిలో కాకుండా మరోసారి అయినట్లయితే ఎంతో ఆనందపడేది. ఆ మృదుస్పర్శను తలచుకుంటూ ఎన్నో కలలు కనేది.

పొంగి పొర్లివస్తున్న దుఃఖాన్ని అదుపులో పెట్టుకుంది.

''ఎనీ ప్రాబ్లమ్. రిలాక్స్.. యూ టేక్ రెస్ట్''

''ఫరవాలేదు... చెప్పండి'' అనగల్గింది.

''జైన్ ఇండస్ట్రీస్ ఎం.డి.కి కనెక్షన్ ఇవ్వు''

ఆ నెంబరు బాగా నోటెడ్. అనురాగ్ ఆయనతో ఎక్కువగా మాట్లాడుతూ వుంటాడు.

'కె.సి. జైన్ ఈజ్ ఆన్ ద లైన్ సర్''

యమ్.డి. ఛాంబర్స్ నుండి బయటకు వొచ్చింది.

★ ★ ★

మరో రెండు రోజులు-

ఆ తర్వాత... ఏం చెయ్యాలి?

ఇంటికి తిరిగి వెళ్ళడమే! మళ్ళీ మరో ఉద్యోగం దొరికే వరకూ పల్లెటూళ్ళో కాలక్షేపం చేసి తిరిగి రావాలి. ఉద్యోగం దొరుకుతుందో లేదో? ఎందుకు ఉద్యోగం మానేశావంటే అమ్మకి ఏం సమాధానం చెప్పాలి?

యమ్.డి. రూమ్‌లోకి వెళ్లింది.

''మీట్ మిస్ వనప్రియ... నీ ప్లేస్‌లో వొస్తున్న స్టెనో. రేపు ఈ అమ్మాయి నీ క్యాబిన్‌కు వస్తుంది. నీ జాబ్ ఛార్ట్ వనప్రియకు చూపించు. నీ పి.సి. పాస్‌వర్డ్ ఆమెకు చెప్పు. ఎల్లుండి నుంచి ఆమె పనిచేస్తుంది. ఓ.కే..!''

వనప్రియ తనకంటే అందంగా చలాకీగా వుంది. అనురాగ్‌ను బుట్టలో వేసుకుంటుందేమో! తన గురించి ఆ అమ్మాయికి చెప్పుకుపోతున్నాడు.

''మరో ప్రపంచంలోకి అడుగు పెట్టబోతుంది శృతి. చాలా మంచి పిల్ల... తలొంచుకుని ఎప్పుడూ పని చేస్తూ వుంటుంది. నేనేం ఉద్యోగంలో నుంచి తీసెయ్యలేదండోయ్.. ఆమే మరో ఉద్యోగం వెతుక్కుంది. నువ్వు చేరబోయే కంపెనీ పేరేమిటన్నావ్?''

తన వైపు చూస్తూ అడిగాడు. పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్లయింది.

## తీరిన నమిత కోరిక!

పంజాబీ భామ సిమ్రాన్ తెలుగులోనే కాకుండా తమిళనాట కూడా నంబర్ వన్ స్టార్ అయింది. మరో పంజాబీ భామ నమిత కూడా తెలుగులో నటించి, ఇప్పుడు తమిళనాట బిజీ హీరోయిన్‌గా రాణిస్తోంది. నమితకి సిమ్రాన్ అంటే ఎంతో అభిమానంట. ఆమెని చూడాలని కలిసి మాట్లాడలని ఎంతకాలం నుంచో ఆశ పడుతోందిట నమిత. కానీ ఎప్పుడు ఆ చాన్స్ రాలేదట. ఇన్నాళ్లకి ఇటీవల ఓ షూటింగ్ నిమిత్తం చెన్నయ్‌లోని ఓ స్టూడియోలో వున్న నమితకి, మరో షూటింగ్‌లో వున్న సిమ్రాన్ తారసపడిందిట. అంతే నమిత ఆనందానికి అవధుల్లేవట. సిమ్రాన్ కలిసి మాట్లాడినందుకు తెగ సంతోషపడిపోతోందిప్పుడు.



''ఆకృతి హోమ్ నీడ్స్'' అంది గొంతు పెగల్చుకుని.

''శృతి హోమ్ నీడ్స్'' అన్నాడు అనురాగ్ నవ్వుతూ.

వెటకారమా?.. పరిహాసమా!...

ఆఫీసుకు వొచ్చే ముందు గట్టిగా నిర్ణయించుకుంది అనురాగ్‌కు చెప్పాలని తను ఈ కంపెనీలోనే పనిచెయ్యాలనుకుంటున్నట్లు. రాజీనామా లేఖ ఉపసంహరించుకోబోతున్నట్లు..

అంతా తల్లకిందులైంది... ఇప్పుడేమీ చెప్పలేదు ఆ విషయం.

★ ★ ★

ఆఖరి రోజు-

మరణ దండన విధించిన వాడికైనా 'చివరి కోరిక ఏమిటని?' అడుగుతారు.

అనురాగ్ తనను అడగొచ్చు కదా!

'మా కంపెనీలోనే పని చెయ్యి! నువ్వు కన్పించకపోతే నాకేం తోచదు' అతను అలా అంటే ఎంత సంతోషపడుతుంది.

అతను కోటీశ్వరుడు... నాల్గైదు కంపెనీలకు అధిపతి. తనకంటే అందమైన అమ్మాయిలకు ఉద్యోగాలిచ్చి ఎదురుగా కూర్చోబెట్టుకోగలడు. అయినా అతను అలాంటివాడేం కాదు. 'అందమైన అమ్మాయిలతో ముచ్చటలాడటం కోసం చిత్రలేఖన విద్య నేర్చుకున్నాను' అంటాడు గాలిబ్. అలాంటి పిచ్చివాడేం కాదు అనురాగ్. వ్యాపారం చేసేవాళ్ళు అమ్మాయిలతో కబుర్లు చెబుతూ కాలం గడిపితే లాభాలు గోవిందా కొడతాయి.

అయినా అతని గూర్చి నాకెందుకు? అతని మంచి చెడ్డలు నేనెందుకు బేరీజు వెయ్యాలి? అతని గొడవ నాకెందుకు?

బస్సు టిక్కెట్టు తీసుకోవాలి? రూమ్‌లో సామాను సర్దుకోవాలి. అన్ని పనులు కొలిక్కి వస్తే రాత్రికి నగరం నుంచి బయటపడాలి.


స్నానం చేస్తుంటే అనురాగ్ గుర్తుకు వొచ్చాడు. నగ్న సౌందర్యాన్ని చూస్తూ తను ఇష్టపడే మగాడిని తలుచుకోని పడతి వుండదు కదా! చల్లటి నీళ్ళు శరీరానికి తగిలి ఉద్యోగం పోయిందనే బాధ మర్చిపోయినా ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు కదిలే వక్షోజాలు తనకే ముద్దొచ్చాయి. తన అందాలలో అనురాగ్ మనోహర రూపం దిగ్బంధం అయినట్లు అన్పించి ఉలిక్కిపడిది శృతి.

స్నానం తొందరగా ముగించి తలనిండా కనకాంబరాలు పెట్టుకుని ఆకుపచ్చ చీర కట్టుకుని వసంత శోభను వెంటబెట్టుకుని వెళ్ళినట్లుగా ఆఫీసుకు వెళ్ళింది. మదిలో ఏదో ఆశ... అనురాగ్ తన ఆఫీసులోనే పనిచేయమంటాడు. వెళ్ళొద్దని బ్రతిమాలతాడు... బామాలతాడు...

అతని గదిలోకి వెళ్ళగానే-

''ఆఖరి రోజు కాబోలు'' అన్నాడు అనురాగ్.

శృతి మొహంలోని కాంతులు వెయ్యి వోల్టుల బల్బు కాంతి జీరో వోల్టు బల్బు కాంతిలోకి మారిపోయినట్లనిపించింది.



''రాత్రి నాకు నిద్ర పట్టలేదు'' అన్నాడతను. మదిలో ఏదో ఆశ...

''ఎందుకు?''

'నిన్ను ముద్దు పెట్టుకోవాలనే ఊహ మనస్సులో మెదిలేసరికి రాత్రంతా నిద్రపట్టలేదు' అంటాడేమో-

అలా అనలేదు అతను-

''నీ ప్లేస్‌లో వొచ్చే వనప్రియ కోపప్ కాగలదా. వర్క్ బాగా చెయ్యగలదా లేదానన్న ఆలోచనలతో రాత్రి నిద్రపట్టలేదు'' అన్నాడు అనురాగ్.

బిజినెస్ మైండ్... తనను అల్లుకుపోవాలని, తియ్యటి ముద్దులిచ్చి కమ్మటి కబుర్లు చెబుతాడా అతను.. తన పిచ్చిగాని!

''ఓకే.. విష్ యు ఆల్ ది బెస్ట్..'' చెయ్యి చాపాడతను షేక్‌హేండ్ ఇవ్వడానికి.

అతని వాటేసుకుని తియ్యని ముద్దు పెట్టాలని శృతి మనస్సు కోరుకున్నా చెయ్యి కదలడం లేదు. శరీరం సహకరించడంలేదు అతని చేతికి తన చేతిని యివ్వడానికి.

ఆమె బిడియాన్ని గమనించాడతను.

రెండు చేతులతో నమస్కరించాడు అనురాగ్.

అతని ఛాంబర్‌లో నుండి బయటకు వొచ్చింది.

★ ★ ★

అంతా అయిపోయింది.

కొండలు, అడవులు దాటుకుని పెద్ద చెరువు పక్కనే వున్న పల్లెటూరు చేరుకుంది శృతి.

అయిన వాళ్ల మధ్యలో, సొంత వూరు చేరుకునేసరికి ప్రాణం లేచి వొచ్చినట్లనిపించింది.

మరమత్తులు చేసిన ఇల్లు, చుట్టూ ప్రహరీ గోడ- ఇంటి ముందు రకరకాల పూలమొక్కలు- ఇల్లు స్వరూపమే మారిపోయి ముచ్చటగా

## బిపాషా రూటే వేరు!

జాన్ అబ్రహాం-బిపాషా బసు మంచి 'దోస్తు'లని అందరికీ తెలుసు. అయితే ఇటీవల కాలంలో ఇద్దరి మధ్యా ఏవో తేడాలొచ్చాయని ఎడమొహం పెడమొహంగా వున్నారనే వార్తలకి జవాబుగా అన్నట్టు ఇద్దరూ 'నో స్మోకింగ్' అనే సినిమాలో ఓ ఐటమ్ నంబర్ చెయ్యడానికి అంగీకరించారు. ఈ పాట బ్రహ్మాండమైన హిట్టవుతుందని ఘంటాపథంగా చెబుతోంది బిపాషా. అంతే కాదు, తను హీరోయిన్ అయి వుండీ తరచూ ఇలా ఐటమ్ నంబర్లు చేయడం తన కెరీర్‌కి ఏం నష్టం కలిగించదనీ భావిస్తోందిట బిపాషా.

కన్పించింది. చేతి సహాయంలో నడిపే చక్రాల బండి మీద తమ్ముడు తిరుగుతున్నాడు.

ప్రశ్నార్థకంగా అమ్మ వైపు చూసిందామె.

''నువ్వు పంపిన డబ్బుతోనే ఇల్లు మరమత్తు చేయించానే!'' అంది అమ్మ.

''ఉన్న డబ్బంతా ఖర్చుపెడితే రేపటి సంగతి ఎలా? చెల్లెలు పెళ్లి చెయ్యొద్దూ! తమ్ముడిని వికలాంగుల బడిలో చేర్పించాలి... చదివించాలి ముందు ముందు డబ్బు అవసరం వుంటుంది కదా!'' అంది శృతి కొంచెం దిగులుగా.

''నువ్వు ఉద్యోగం చేస్తున్నావ్ కదా! మీ బాస్ కూడా మంచివాడని ఉత్తరాల్లో పొగుడుతూ రాస్తుంటావ్'' అంది అమ్మ.

మరో మాట మాట్లాడలేకపోయింది శృతి.

తొలి సంధ్య వెలుగులు, పాలు తాగి చెంగు చెంగున గంతులు వేసే లేగ దూడలు, గుడి గోపురం మీద వాలే పావురాళ్లు, పూల మొక్కల చేరే పిట్టల కిలకిలారావాలు, ధ్వజస్తంభం గంటల మోతలు, ఊరికి ఆనుకుని వున్న అరటి తోటలు, కొబ్బరి తోటలు, ఊరి చుట్టూ చుట్టలు చుట్టుకుని నిద్రపోతున్న పాములా కన్పించే వాగును చూస్తుంటే మనస్సులో గూడుకట్టుకున్న దిగులు దూదిపింజలా ఎగిరిపోయింది.

పుస్తకాలే స్నేహితులయ్యాయి.

చలం, బాలగంగాధర్ తిలక్, బుచ్చిబాబు, గైడి మొపాసా, ఆల్బర్ట్ మొరావియో.. పుస్తకాలు చదువుతుంటే వెన్నెల బాటలో పరుగులు తీస్తున్నట్లనిపించింది. ఆ పుస్తకాలలోని పాత్రలను ఆరాధిస్తుంది. కానీ అతను ఎదురు నిలబడితే ధైర్యంగా తలెత్తి చూడలేదు అతనికేసి...

మునిమాపు వేళ ఇంటిముందునిలబడ్డ అనురాగ్‌ను చూసి ఆశ్చర్యపడంది శృతి.

అతను ఈ పల్లెటూరు ఎందుకు వచ్చాడో అర్థం కాలేదు.

పూల మొక్కల దగ్గర నిలబడి అమ్మతో బాగా పరిచయం వున్న వాడిలా మాట్లాడుతున్నాడు. అతను భుజానికి తగిలించుకున్న బ్యాగ్‌ను చనువుగా తీసుకుని ఇంట్లోకి వొచ్చేసింది చెల్లెలు.

''ఎప్పుడూ ఊహల్లో విహరించడమేనా! వొచ్చిన చుట్టాన్ని పలకరించపనిలేదా?'' అన్నాడతను.

''మన చుట్టాలబ్బాయేనే! వరసకు నీకు మామ కొడుకు అవుతాడు. మన ఇంటి అడ్రస్ చూసే అతను నీకు ఉద్యోగం యిచ్చాడు''

అమ్మ తనకు తెలియని కొత్త విషయం చెబుతున్నదిప్పుడు.

''అదేం లేదు అత్తయ్యా. మీ అమ్మాయి తెలివి తేటలు పరీక్ష చేశాక ఉద్యోగం ఇచ్చాను'' అన్నాడతను.

మరి ఉద్యోగం మానేస్తానంటే అతను ఎందుకు వారించలేదు? ఇప్పుడేవో కబుర్లు చెబుతున్నాడు. అయినా అతని గొడవ నాకెందుకు?

''వనప్రియ బాగా పనిచేస్తున్నదా?'' ఆ అమ్మాయి అతనికి దగ్గరయ్యిందేమోనన్న అనుమానం బుర్రను తొలిసేస్తుంటే ఆ ప్రశ్న అడిగింది.

''ఆ అమ్మాయంటే ఎందుకు నీకు ఈర్ష్య? నన్ను ప్రేమిస్తున్నావా?''

శృతిపై వొరిగిపోతున్నాడేమోననిపించింది. అతను బాగా దగ్గరకొచ్చి అడిగాడు మళ్ళీ ''నన్ను ప్రేమిస్తున్నావా?''

''అదేం లేదు'' అంటూ కొంచెం దూరంగా జరిగింది.

ఆమె మాటలు అబద్ధాలని అతనికి అన్పించేయి.

చిలిపిగా నవ్వాడతను.

వంటింట్లోనుంచి అమ్మ పిలవడంతో వాళ్ల సంభాషణ ఆగిపోయింది.

★ ★ ★

మరుసటిరోజు అనురాగ్ ప్రయాణమయ్యాడు హైద్రాబాద్ తిరిగి వెళ్ళిపోవడానికి.

శృతి తల్లితో బాగా చనువుగా మాట్లాడుతున్నాడు. తన కబుర్లతో చెల్లెల్ని, తమ్ముడిని నవ్విస్తున్నాడు. అప్పుడు తెలిసింది వీళ్ళతో అతనికి ఇంతకు ముందే పరిచయం వుందని. మా ఇంటికి వొచ్చి పోతూ వుంటాడని తనకు తెలియకుండా. ఇంటి మరమ్మత్తులు అతనే చేయించి వుంటాడు.

మరో రెండు రోజులు అతను వుండిపోతే బాగుండుననిపించింది.

శృతి కళ్ళు ఉప్పెనకు ముందు సముద్రంలా కదలాడుతూ ఉన్నాయి.

రాత్రంతా కుండపోతగా వర్షం-

రోడ్డంతా బురదతో నిండి వుంది.

తనతో మాట్లాడింది తక్కువే! అతను కళ్ళతోనే మాట్లాడుతున్నట్లు అన్పిస్తుంది.

''నువ్వు పక్కన నిలబడితే సన్నజాజి పరిమళం నన్ను చుట్టుముట్టేసినట్లు అనిపిస్తుంది'' అన్నాడతను వెళ్ళబోయేముందు.

అమ్మ టీ కప్పు అతనికి యిచ్చింది.

కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

అక్కడ నిలబడలేక బయటకు వచ్చేసింది శృతి.

ఊళ్ళో నుంచి చెల్లెలు పరుగెత్తుకుంటూ వొచ్చింది.

''అక్కా... వాగు పొంగుతున్నదట అక్కా! రెండు రోజులు ఊళ్ళో నుంచి బయటకు వెళ్ళే మార్గమే లేదట''

చెల్లెలు మాటలు వినగానే ప్రాణం లేచి వొచ్చినట్లనిపించింది శృతికి.

లోపలికి పరుగెత్తింది.

''వాగు పొంగుతున్నదట... మీ ప్రయాణం ఈ రోజుకి ఆగిపోయినట్లే!''

ఆమె గొంతులో సంతోషం అతను పసిగట్టాడు.

★ ★ ★

ఆ రాత్రి-

వరండాలో మంచం వేసుకుని పడుకున్నాడు అనురాగ్.

శృతికి నిద్రపట్టలేదు.

వాతావరణం బాగా తెరిపిచ్చింది. పగలు కూడా బాగా ఎండ కాసింది. వాగు ప్రవాహం కూడా తగ్గుముఖం పట్టిందట.

తెల్లవారితే అతను వెళ్ళిపోతాడు. మళ్ళీ వొస్తాడో.. రాడో! నిద్ర పట్టలేదు.

తలుపుతీసుకుని బయటకు వచ్చిందామె. వెన్నెల పూల మొక్కల్ని వాటేసుకుని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది.

అనురాగ్ పడుకున్న మంచం దగ్గరవెళ్ళి అర గంట నిలబడింది. అతనిలో కదలిక లేదు. వెన్నెల వెలుగులో స్పష్టంగానే కన్పిస్తున్నాడు.

అలికిడి కాకుండా మంచం పట్టెమీద కూర్చున్నాను. ఆ రాత్రంతా అలాగే కూర్చుండి పోవాలి.

అతనికి మెలుకువ వొచ్చింది. ఆమెని గమనించినట్లున్నాడు.

శృతి భుజాల చుట్టూ చేతులు వేసి తన మీదకు లాక్కున్నాడు.

''ఐ లవ్ యూ విత్ ఆల్ మై హార్ట్'' అన్నాను.

పెదాలను ముద్దు పెట్టుకున్నాడు ''వాన వాసనలా కమ్మటి సువాసనలు వెదజల్లుతున్నావ్'' అన్నాడతను.

శరీర పొంగులను నిమురుతూ తన్మయత్వంలో మునిగిపోయాడు. అందానికి సెంటర్ ఆఫ్ గ్రావిటీగా వున్న బొడ్డుపై ముద్దుల వర్షం కురిపించాడతను. ఇంత మోహాన్ని ఎక్కడ దాచుకున్నాడో ఇన్నాళ్లూ!

ఫక్కున నవ్వేసింది శృతి.

''నేనంటే నీకు ఇష్టమని ఎప్పుడో తెలుసు. మీ అమ్మగారికి ఆరు నెలల క్రితమే వొచ్చి మీ అమ్మాయిని పెళ్లి చేసుకోబోతున్నానని చెప్పాను. నీకు మరోచోట ఉద్యోగం రాలేదని కూడా తెలుసు. నీ గుండెల్లో దాగివున్న ప్రేమ వాగు పొంగిపొర్లాలని నీ అంతట నువ్వు మనస్సు విప్పి చెప్పాలని ఇన్నాళ్ళూ ఓపిక పట్టాను. నా నిరీక్షణ ఫలించింది''

అతన్ని చుట్టుకుపోయింది శృతి.

☆